క్లుప్తంగా

పీఎఫ్ సమస్యలు పరిష్కరించండి

చిత్తూరు కార్పొరేషన్: ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన పీఎఫ్ మొత్తం వచ్చే విధంగా చూడాలని యూటీఎఫ్ నాయకులు కోరారు. జెడ్పీ కార్యాలయంలో శుక్రవారం చైర్మన్ శ్రీనివాసులు, సీఈఓ ప్రభాకర్‌రెడ్డిని కలిసి సమస్యలను విన్నవించారు. అయితే ఇది రాష్ట్ర అధికారుల పరిధిలో ఉందని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని సీఈఓ వివరించారు. కార్యక్రమంలో నాయకులు సోమశేఖరనాయుడు, రమణ, సుధాకర్‌రెడ్డి, మునిరత్నం, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పూరి గుడిసె దగ్ధం


మంటలు ఆర్పుతున్న స్థానికులు

బంగారుపాళెం: మండలంలోని టేకుమంద గ్రామంలో శుక్రవారం ప్రమాదవశాత్తు పూరిగుడిసె దగ్ధమైంది. గ్రామానికి చెందిన సుబ్రమణ్యం పూరి గుడిసెలో నివాసముంటున్నాడు. భార్య భర్తలు ఉదయమే కూలిపనులకు వెళ్లడంతో మధ్యాహ్న సమయంలో నిపురవ్వలు చెలరేగి గుడిసెకు మంటలు వ్యాపించాయి. స్థానికులు గుర్తించి మంటలను ఆర్పివేశారు. అప్పటికే పూరిగుడిసెలోని వంట సామగ్రి, దుస్తులు, ఇతర వస్తువులు కాలిపోయాయి.

జల్లికట్టు నిర్వహించరాదు


సమావేశంలో మాట్లాడుతున్న పోలీసులు

యాదమరి: మండలంలోని తమిళనాడు సరిహద్దులో ఉన్న కొటాల గ్రామంలో ఆగస్టు 5న జల్లికట్టు నిర్వహించనున్నట్లు ప్రకటించారని, ఇది ఎట్టి పరిస్థితుల్లో నిర్వహించరాదని చిత్తూరు వెస్ట్ సీఐ రవిశంకర్ రెడ్డి, యాదమరి ఎస్ఐ సుమన్ గ్రామస్తులకు సూచించారు. కొటాల గ్రామస్థులకు శుక్రవారం ఉదయం పోలీసు స్టేషన్‌లో సమావేశం నిర్వహించారు. గ్రామంలో ఆగస్టు 4న ముత్యాలమ్మ తిరునాళ్లు, ఆగస్టు 5న జల్లికట్టు(ఎద్దుల పరుగు పందాలు) నిర్వహించనున్నట్లు కరపత్రాలు ముద్రించారని చెప్పారు. అయితే దీనికి ఎలాంటి అనుమతులు లేవని జల్లికట్టు నిర్వహించరాదని స్పష్టం చేశారు. జల్లికట్టు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

చిత్తూరులో మొహర్రం వేడుకలు

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరంలో శుక్రవారం మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించారు. బజారు వీధిలో ఏర్పాటు చేసిన పీర్లకు మత పెద్దలు ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి భక్తిశ్రద్ధలతో అగ్గితొక్కే కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం పీర్లను అట్టహాసంగా ఊరేగించనున్నట్లు మత పెద్దలు పేర్కొన్నారు.

ఓటర్ల జాబితాలో తప్పులు ఉండరాదు

గుడిపాల: ఎవరికైనా ఒక్కచోటే ఓటు ఉండేలా చూడాలని, రెండుచోట్ల ఉంటే ఒకదాన్ని తొలగించాలని తహసీల్దార్ బాబూరాజేంద్రప్రసాద్ అన్నారు. గుడిపాల, చెరువుముందరవూరులో ఓటర్ జాబితాలను ఆయన శుక్రవారం పరిశీలించారు. మార్పులు, చేర్పులపై ఆరా తీశారు. ప్రతి ఇంటికీ వెళ్లి కచ్చితమైన ఓటర్ల వివరాలను సేకరించాలన్నారు. జాబితాలో ఇంటి నెంబర్, చిరునామా నమోదు చేయాలన్నారు. డూప్లికేట్ ఓట్లను క్షుణ్ణంగా పరిశీలించి ఏదో ఒకచోట మాత్రమే ఓటు ఉండేలా చూడాలని సూచించారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యత


మాట్లాడుతున్న రేణుక

పూతలపట్టు: గ్రామాల్లో ప్రజలందరూ పరిశుభ్రతకు మొదటి ప్రాధాన్యతనివ్వాలని మండల రిసోర్స్ కో–ఆర్డినేటర్ రేణుక అన్నారు. మండలంలోని గొడుగుచింత, వేనూతనపల్లి సచివాలయంలో శుక్రవారం వలంటీర్లకు, గ్రీన్ అంబాసీడర్లకు స్వచ్ఛ సర్వేక్షణ్‌పై సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గ్రీన్‌అంబాసిడర్లు పంచాయతీలోని చెత్తను తొలగించాలన్నారు. వీధులు, కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం వలంటీర్లతో మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచులు ప్రవీణ్, మోహనమ్మ, పంచాయతీ కార్యదర్శి శ్రీదేవి పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

తవణంపల్లె : తల్లిదండ్రులు మందలించారని ఓ యువకుడు గురువారం రాత్రి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు.. మండలంలోని ఎగువ మారేడుపల్లె దళితవాడకు చెందిన మురళికి ఒక కుమారుడు శ్రావణ్(21), కుమార్తె ఉన్నారు. స్నేహితులతో కలిసి తిరుగుతుండడంతో తల్లిదండ్రులు శ్రావణ్‌ను మందలించారు. దీంతో మనస్తాపం చెంది ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకున్నాడు. శుక్రవారం ఉదయం చెందిన మిద్దెపైన గదిలోకి వెళ్లి చూడగా విగత జీవిగా వేలాడుతున్నాడు. ఒక్కగానొక్క కుమారుడు మరణించడంతో తల్లిదండ్రులు భోరున విలపించారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు వెంటనే ఆ గ్రామానికి చేరుకుని యువకుడి మృతదేహానికి నివాళులర్పించారు.

జగనన్న పాలనలో రాష్ట్రం సుభిక్షం

- గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే ఎంఎస్ బాబు
- పీర్లను దర్శించుకున్న ఎమ్మెల్యే
- బంగారుపాళెం మండలంలో 1533 మందికి ధ్రువపత్రాల పంపిణీ



ఐరాల: అగరంపల్లెలో మహిళకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు బంగారుపాళెం: సర్టిఫికెట్లు అందుకున్న మహిళలతో ఎమ్మెల్యే

ఐరాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. మండలంలోని అగరంపల్లె, అగరంపల్లె దళితవాడ, కాణిపాకం దళితవాడ, అగరంపల్లె దాసరిఇండ్లులో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. స్థానిక సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, కాణిపాకం ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, నాయకులు భారీ గజమాల వేసి ఘన స్వాగతం పలికారు. 347 కుటుంబాలతో ఆయన మమేకమయ్యారు. ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ప్రభుత్వ పథకాల ద్వారా చేకూరిన లబ్ధిని వివరించారు. సంక్షేమ బావుటా బుక్‌లెట్‌లను పంపిణీ చేశారు. ప్రజాసమస్యలు తెలుసుకుని అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలు సంతృప్తిగా ఉన్నారని, అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. సంతోషంగా ఉన్నందునే ప్రజలు గ్రామాల్లో అపూర్వ స్వాగతం పలుకుతూ ఆదరిస్తున్నారని చెప్పారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ఇంకా ఎవరైనా అర్హత ఉండి పథకాలు అందని వారున్నారా, క్షేత్ర స్థాయిలో ఇంకా ఏవైనా సమస్యలు ఉన్నాయా అని గుర్తించి వాటిని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

అర్హత గల ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేందుకు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కాణిపాకం సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ముగియడంతో పార్టీ నేతలు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లుతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాణిపాకం సచివాలయ పరిధిలో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ బుజ్జిరెడ్డి, ఎంపీపీ మోహన్ వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు దేవేంద్రరెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, బొమ్మసముద్రం సర్పంచ్ రఘు, ఎంపీటీసీలు, పార్టీ నేతలు గణేష్‌ప్రసాద్‌రెడ్డి, చంద్రరెడ్డి, సుధీర్, విశ్వనాథ్‌రెడ్డి, శేఖర్, సురేష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, సురేంద్ర యాదవ్, తహసీల్దార్ సుశీలమ్మ, ఎంపీడీఓ నాగరాజు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక మొహర్రం

త్యాగానికి, మత సామరస్యానికి ప్రతీక మొహర్రం అని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మొహర్రం వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన పీర్లను ఆయన దర్శించుకున్నారు. ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి, ప్రత్యేక ప్రార్థనలు చేసి ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. పార్టీ నేతలు పాల్గొన్నారు.

పేదల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

బంగారుపాళెం: పేదలను అన్ని రకాలుగా ఆర్థికంగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు అన్నారు. మండలంలోని టేకుమంద, తగ్గువారిపల్లె గ్రామ సచివాలయాల్లో శుక్రవారం జగనన్న సురక్ష గ్రామ సభలను నిర్వహించారు. జగనన్న సురక్ష కార్యక్రమం ముగింపు గ్రామ సభలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గ్రామ సచివాలయ పరిధిలో 1533 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లను అందజేశారు.కార్యక్రమంలో రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, కురబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అమరనాథ్, సర్పంచులు రత్నయ్య, వాణీప్రియ ఎంపీటీసీలు మానస, షబీనా, హేమచంద్ర, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు కిషోర్‌రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి గోవిందన్, మండలాధికారులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు

మురుగు కాలువలు నిర్మించాలని, సీసీ రోడ్లు వేయాలని, ఇంటి పట్టాలు ఇవ్వాలని, పింఛన్లు మంజూరు చేయాలని, కొత్త విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని, భూ సమస్యలు పరిష్కరించాలని, కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని తదితర సమస్యలను ఆయా గ్రామస్తులు ఎమ్మెల్యేకు నివేదించారు. ఆయా సమస్యలను సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

కథ చెబుతాం..ఊ కొడతారా!

చిత్తూరు రూరల్: టీటీడీ ఆధ్వర్యంలో బాలబాలికలకు 'కథ చెబుతాం ఊకొడతారా' పేరుతో కథల పోటీలను నిర్వహించారు. స్థానిక టీటీడీ కల్యాణ మండపంలో నిర్వహించిన ఈ పోటీలకు వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. జూనియర్, సీనియర్ విభాగాల్లో గెలుపొందిన ఆరుగురికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో భద్రావతి, రామభద్ర, మునస్వామి పాల్గొన్నారు.

ప్రాణ రక్షణ కల్పించండి

చిత్తూరు రూరల్: ఇద్దరు వ్యక్తుల నుంచి తనకు ప్రాణ రక్షణ కల్పించాలని చిత్తూరు నగరం గిరింపేటకు చెందిన గౌరి తెలిపారు. చిత్తూరు నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆమె శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. తనపై కేసు నమోదైందని తెలిసి రెండు రోజుల క్రితం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లాలన్నారు. ఈ సమయంలో అదే ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులను పిలిచి పోలీసులు మాట్లాడారన్నారు. దీంతో వారు కులం పేరుతో దూషిస్తూ, తన పిల్లలను చంపేస్తామని బెదిరించారని ఆరోపించారు. వెంటనే టూటౌన్‌పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఫీజుల దోపిడీని అరికట్టాలి

చిత్తూరు కలెక్టరేట్ : కార్పొరేట్ కళాశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏబీవీపీ నాయకులు పవన్, స్రవంత్ అన్నారు. శుక్రవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల బంద్ నిర్వహించారు. అనంతరం ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థల్లో వ్యాపారం చేస్తూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు యోగేష్, రుషేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు


పారిశుధ్య కార్మికులకు పాదరక్షలు అందజేస్తున్న నగర మేయర్ అముద, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణ, డిప్యూటీ మేయర్లు రాజేష్‌కుమార్ రెడ్డి, చంద్రశేఖర్

చిత్తూరు అర్బన్: అవుట్ సోర్సింగ్ కార్పొరేషన్ (ఆప్కాస్) ద్వారా పనిచేస్తున్న కార్పొరేషన్ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని చిత్తూరు మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అరుణ అన్నారు. ఆమె శుక్రవారం మేయర్ అముదతో కలిసి ఆప్కాస్ ఉద్యోగులకు నవరత్నాలు వర్తింపచేయడానికి వివరాల నమోదు కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకొస్తే వాటిని పరిష్కరిస్తామన్నారు. అనంతరం కార్మికులకు పాదరక్షలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డి, ప్రజారోగ్యశాఖ అధికారి డా.లోకేష్, మెప్మా సీఎంఎం గోపి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో ప్రజలకు సత్వర సేవలు



ఉర్దూ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు, ధ్రువపత్రాలు పంపిణీ చేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి

యాదమరి: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులందరికీ సత్వర సేవలు అందుతున్నాయని జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి తెలిపారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. దీనికి హాజరైన వైస్ చైర్మన్ మాట్లాడుతూ గతంలో ఎలాంటి ధ్రువ పత్రాలు కావాలన్నా, ప్రజలు కార్యాలయాలు చుట్టు కాళ్లు అరిగేలా తిరిగేవారని గుర్తుచేశారు. కానీ జగనన్న ప్రభుత్వంలో వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి ఎలాంటి ధ్రువపత్రాలు కావాలని అడిగి తెలుసుకుని ఉచితంగా అందిస్తున్నారని వివరించారు. అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కార్యాలయం ఆవరణలో మొక్కలను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హనుమంతు, ఎంపీడీఓ శివరాజ్, యాదమరి సర్పంచ్ ఝాన్సీ, సచివాలయాల మండల కన్వీనర్ మనోహర్ రెడ్డి, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మండలంలో వనమహోత్సవం

మండల పరిధిలో వన మహోత్సవంలో మహిళా అధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు మొక్కలు నాటారు. వన మహోమహోత్సవంలో ప్రజాప్రతినిధులు, గ్రామాల్లో, అధికారులు కార్యాలయాల ఆవరణల్లో, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టి మొక్కలు నాటారు.

మెరుగైన వైద్యం.. ప్రభుత్వ ధ్యేయం


కట్టకిందపల్లె అంగన్‌వాడీ కేంద్రంలో వైద్య బృందం


రాసనపల్లెలో వైద్యసేవలు అందిస్తున్న వైద్యులు

తవణంపల్లె: ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయమని స్థానిక వైద్యాధికారి వినయ్‌కుమార్ తెలిపారు. మండలంలోని కట్టకిందపల్లెలో శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. 104 మొబైల్ క్లినిక్ ద్వారా గర్భవతులకు, బీపీ, సుగర్ వ్యాధిగ్రస్థులకు పరీక్షలు చేయించి సూచనలు, సలహాలు ఇచ్చారు. శిబిరంలో 53 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో పేదలకు ఇంటి వద్దరు వైద్య సేవలందిస్తున్నామని తెలిపారు. గర్భవతులు ప్రతి రోజు ఐరన్ మాత్రలు వేసుకోవాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని వైద్య బృందం సందర్శించింది. పిల్లలకు ఆరోగ్య సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ మౌనిక, ఆరోగ్య కార్యకర్తలు టి.సుబ్రమణ్యం రెడ్డి, నేత్రి, డేటా ఎంట్రీ ఆపరేటర్ విజయలక్ష్మి, ఆశాకార్యకర్తలు జమున, వనజ, భారతి పాల్గొన్నారు.

ఇంటి వద్దకే వైద్యసేవలు

గుడిపాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఫ్యామిలీ ఫిజీషియన్ ద్వారా ఇంటి వద్దకే వైద్యసేవలు అందుతున్నాదయని డాక్టర్ సందీప్ తెలిపారు. శుక్రవారం మండలంలోని రాసనపల్లె గ్రామంలో ఆయన పర్యటించారు. జబ్బుల బారిన పడిన వ్యక్తులు, నడవలేని వారి ఇళ్ల వద్దకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది శిరీష, శిల్ప, ఉమామహేశ్వరి, మల్లికలు పాల్గొన్నారు.

రెండో రోజు కొనసాగిన నిరసన

చిత్తూరు కార్పొరేషన్: తమ హక్కుల సాధన కోసం విద్యుత్ ఉద్యోగులు శుక్రవారం రెండో రోజు నిరసనకు దిగారు. స్థానిక చిత్తూరు అర్బన్, రూరల్ కార్యాలయాల ఎదుట మధ్యాహ్నం భోజన విరామ సమయంలో ఉద్యోగులు ఆందోళనకు దిగారు. డివిజన్ జేఏసీ చైర్మన్ గోవిందన్ మాట్లాడుతూ, గ్రేడ్–2 జేఎల్ఎంలను శాశ్వత ప్రాతిపదికన తీసుకోవాలంటూ డిమాండ్లను వివరించారు. కార్యక్రమంలో నాయకులు పద్మనాభపిళ్లై, హరి, యజ్ఞేశ్వరరావు, శేషాద్రి, జ్ఞానేశ్వర్, రాజా, గజేంద్ర, వరదరాజులు, లోకేష్, బాలచంద్ర, రాజేంద్రబాబు, వివేకానందరెడ్డి, కేశవులు, క్రిమల్ల, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ

చిత్తూరు రూరల్: వన్నె కుల క్షత్రియ కుల చిహ్నమైన రెండు ఖడ్గాలతో కూడిన కుంభ కలశాన్ని చిత్తూరు నగరంలోని గాంధీ రోడ్డులో నిర్మించేందుకు కార్పొరేటర్ శశి శ్రీకారం చుట్టారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ ఆమోదం మేరకు శుక్రవారం భూమి పూజ చేశారు. దీనికి తమిళనాడులోని వేలూరు జిల్లా వన్నెకుల క్షత్రియ సంఘం చైర్మన్ వేలుమురుగన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

అమ్మవార్లకు వైభవంగా పాలాభిషేకం


పాలబిందెలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

గుడిపాల: మండలంలోని చిత్తపార గ్రామంలో ఓం శక్తి, రాజరాజేశ్వరి అమ్మవార్లకు శుక్రవారం మహిళలు 108 పాలబిందెలతో ఊరేగింపుగా వెళ్లి పాలాభిషేకం చేశారు. అంతకు మునుపు అంబలి పోసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులందరూ మొక్కులను చెల్లించుకున్నారు. ఆడి శుక్రవారం కావడంతో పానాటూరు, బండివాళ్లూరు, బొమ్మసముద్రంలో అమ్మవారికి మహిళలు అంబలి పోశారు. మధ్యాహ్నం చిత్తపార గ్రామంలో అన్నదానం చేశారు.

నాగాలమ్మ ఆలయాల్లో ఆడిపూజలు

చిత్తూరు రూరల్: చిత్తూరు నగరం సంతపేట, ఇందిరానగర్ తదితర ప్రాంతాల్లోని నాగాలమ్మ ఆలయాల్లో శుక్రవారం ఆడిపూజలను ఘనంగా నిర్వహించారు. వేకువజామునే అమ్మవారికి విశేష పూజలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అమ్మవారి దర్శనార్థం వచ్చిన భక్తులు ఆలయ ఆవరణలోని పుట్టకు పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. మొక్కులు చెల్లించుకున్నారు.

విద్యుత్ వాహనాలు ఎంతో ఉపయోగకరం


వాహనాలను పరిశీలిస్తున్న కలెక్టర్ షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్ : వాతావరణ కాలుష్య నియంత్రణకు విద్యుత్ వాహనాలు ఉపయోగకరమని కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సాంప్రదాయేతర ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో గో ఎలక్ట్రిక్ క్యాంపెయిన్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ రహితమైన విద్యుత్ వాహనాల వినియోగించాలని సూచించారు. ఈ మేరకు విద్యుత్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించలని కోరారు. కార్యక్రమంలో ఓఎస్‌డీ రామాంజనేయరెడ్డి, డెవలప్‌మెంట్ ఆఫీసర్ అబ్దుల్ గయాజ్, జెడ్పీ సీఈఓ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించడం మన బాధ్యత

కాణిపాకం(యాదమరి): మొక్కలు నాటి ప్రకృతిని పరిరక్షించడం సామాజిక బాధ్యత అని ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు కోరారు. మహిళా వన మహోత్సవంలో భాగంగా ఆయన శుక్రవారం కాణిపాకం పంచాయతీలోని అగరంపల్లె దళితవాడలో మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఇంటి వద్ద, పంట పొలాల్లో ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న మొక్కలను నాటాలని సూచించారు. అనంతరం వాటిని చంటి బిడ్డల మాదిరిగా సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అవి పెద్ద వృక్షాలు అయితే వాతవరణంలో మార్పు వస్తుందని మంచి వర్షాలు కురుస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శాంతి సాగర్ రెడ్డి, ఐరాల మండల కన్వీనర్ బుజ్జిరెడ్డి, కాణిపాక ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, చిన్నారెడ్డి, చంద్రా రెడ్డి, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.




రాగిమానుపెంటలో మొక్క నాటుతున్న సచివాలయ సిబ్బంది, పూతలపట్టు: మొక్కలు నాటుతున్న ఎంపీడీఓ గౌరి, ఇతర సిబ్బంది, వెంగంపల్లె హైస్కూల్లో ..

బంగారుపాళెం: వన మహోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీపీ అమరావతి మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రకృతి పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందని సూచించారు. మండలంలోని రాగిమానుపెంట గ్రామ పంచాయతీలో సర్పంచ్ శ్రీహరి, కల్లూరుపల్లెలో ఎంపీటీసీ స్వాతి ఆధ్వర్యంలో గ్రామస్తులు మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలి

తవణంపల్లె: ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మహిళా వనమహోత్సవాన్ని మండలంలోని మహిళలు ఘనంగా నిర్వహించారు. మహిళా ఉద్యోగులు ప్రభుత్వ కార్యాలయాల వద్ద మొక్కలు నాటి నీరు పోశారు. మొక్కలు సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని మహిళలు పిలుపునిచ్చారు. అలా నాటిన ప్రతి మొక్కను కాపాడుకుంటే వనాలు ఏర్పాటవుతాయని చెప్పారు.

పర్యావరణ పరిరక్షణ

గుడిపాల: మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ఎంపీడీవో రాజశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి అన్నారు. ప్రపంచ ప్రకృతి పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో మహిళా సిబ్బంది మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. వసంతాపురం సచివాలయంలో సిబ్బంది, డ్వాక్రా మహిళలు మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని వారు తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రజినీకాంత్, నాయకులు సుధాకర్‌నాయుడు, శిలమబరసన్, సాయి, చిట్టిబాబు, వెంకటేష్, రమణ పాల్గొన్నారు.

మొక్కలు పెంచడం చాలా అవసరం

పూతలపట్టు: మొక్కలు పెంచడం చాలా అవసరమని ఎంపీడీఓ గౌరి అన్నారు. మండలంలోని ప్రతి సచివాలయంలో శుక్రవారం మహిళా వన మహోత్సవం నిర్వహించారు. అందులో భాగంగా మహిళా సిబ్బంది, మహిళా ప్రజాప్రతినిధులు, అధికారులు మొక్కలు నాటారు.






గుడిపాల: ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో.. వసంతాపురంలో మొక్క నాటుతున్న సచివాలయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, ఐరాల: మొక్క నాటుతున్న ఎమ్మెల్యే బాబు, తవణంపల్లె: టి.పుత్తూరు సచివాలయం వద్ద.., కట్టకిందపల్లెలో మొక్క నాటుతున్న సిబ్బంది